నారద వర్తమాన సమాచారం

మా గ్రామం మునగదా..?భీమవరం గ్రామస్తుల సూటిగా ప్రశ్న

కూనవరం :-

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగింది . ఈ సందర్భంగా కొనసాగిస్తున్న యాత్రకు భీమవరం గ్రామస్తులు తమ గోడు చెప్పుకొచ్చారు .2022 గోదావరి కి గ్రామంలోని ప్రతి ఇల్లు మునిగిందని అయినా తమ గ్రామాన్ని ప్రభుత్వం మరియు అధికారులు ఆర్ అండ్ ఆర్ గ్రామంగా గుర్తించడంలేదని అన్నారు . భీమవరం గ్రామాన్ని కూడా 41 కాంటూరు లో కలపాలని విజ్ఞప్తి చేసారు .అలాగే ప్రజా చైతన్య యాత్ర పర్యటించిన ప్రతి గ్రామంలోని నిర్వసితులు తమ గ్రామాలను 41కాంటూరు లో కలిపి అందరికి న్యాయం చేయాలని యాత్ర దృష్టికి తీసుకొచ్చారు . అయ్యవారిగూడెంలో ముంపుకి గిరి అవుతున్న భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమం లోజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు , సున్నం రాజులు ,సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య , జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య పంకు సత్తిబాబు, పొడియం శ్రీరాంమూర్తి , కే . సత్తిబాబు సర్పంచ్ బొగ్గా వెంకమ్మ ,తాళ్లూరి శ్రీనివాసరావు ,మడెం బాబు,సుమన్, దేవి , కుమారి , సత్యవతి ,తదితరులు పాల్గొన్నారు .

మా గ్రామం మునగదా..?భీమవరం గ్రామస్తుల సూటిగా ప్రశ్న | 1